

# మంత్రి పాలనలో పేట అభివృద్ధిలో ముందంజ



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 24 మనం న్యూస్:** రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాలనలో సూర్యాపేట అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్‌లు అన్నారు. ఆదివారం 45వ వార్డులో ఏర్పాటు చేసిన పలు గణనాథుల మండపాల వద్ద నిర్వహించిన అన్నధాన కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ గండూరి పావనితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, పోలీసుల సూచనలు పాటిస్తు నిమజ్జన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గుడిపుడి వెంకటేశ్వర్రావు, రవీందర్‌రెడ్డి, గూడూరి నిర్మల, సూర్యాప్రకాశ్, మధు, రమేష్, బిక్షం, సందీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. **తిరుమలగిరి:** పట్టణంలోని 2వ వార్డులో పాతబస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, వినాయక కమిటీ నిర్వహుకులు తదితరులు పాల్గొన్నారు.






# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 25 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


# ఆ ముగ్గురుతోనే...
# మునలం..?



- బదనాం అవుతున్న అమాత్యుడు
- బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో జోరుగా చర్చ
- మంత్రి ఆప్తులు సైతం ఆవేదన
- రాబోయే ఎన్నికల్లో గెలుపోటములపై ప్రభావం పడేనా..?
- ఏ నలుగురు ఒక్క చోట కలిసిన అదే గుసగుసలు

**సూర్యాపేట సెప్టెంబర్ 24 మనం ప్రతినిధి:** సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గెలుపు ఓటములపై జోరుగా చర్చ కొనసాగుతుంది..... సూర్యాపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు అయిననాటినుండి తనదైన శైలీలో అభివృద్ధి పనులలో పరుగులు పెట్టిస్తు..... జిల్లా కేంద్రంలో రూపురేఖలను మార్చారంటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొందరు చెబుతుంటే..... క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నంగా వాధనలను ఆ పార్టీ సామాన్య కార్యకర్తలు తెరమీదకు తెస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయంటు చర్చలు జోరందుకున్నాయి..... ముఖ్యంగా మంత్రికి ఆ ముగ్గురితో...... మునలం ఏర్పడుతుందని, వాదనలు జోరుగా సెగ్మెంట్‌లో వినపడుతుంది..... అభివృద్ధి మంత్రంతో పాటు గులాబి పార్టీ సంక్షేమ పథకాలు మంత్రి జగదీష్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందిస్తాయని కొందరి వాదన అయితే...... ఈ ముగ్గురి తీరుతో గత 9 సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోంటున్న సామాన్య కార్యకర్తలు, కిందిస్థాయి ప్రజా ప్రతినిధులు మాత్రం మంత్రి విజయంపై ప్రభావం చూపుతాయనే సంకేతం ముందుకు తీసుకువస్తున్నారు..... ముఖ్యంగా 2014జూలై మాసంలో శాసన సభ్యుడుగా గెలిచి మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఆ నాటి నుండి ఈ అనుచర గణంలో కొంతమంది వ్యవహారశైలీతో మాత్రం మంత్రికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారనే ఆవేదన ఆ పార్టీ నాయకుల నుండే తరుచు వినబడుతు వస్తుంది..... మంత్రి సన్నిహితంగా ఉండే సదరు కాంట్రాక్టర్ కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను కట్టబెట్టారనే అపవాదులేక పోలేదు....దీంతో పాటు అభివృద్ధి పనుల పేర గుత్తేదారుని వద్ద నుండి కమిషన్ల రూపంలో కోట్లు దండుకున్నారని, ప్రతిపక్ష పార్టీలు విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నాయి...... అభివృద్ధి పనులు చేపట్టే ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజాప్రతినిధులను లెక్క చేయకపోవడం ఒక ఎత్తైతే, కనీసం తమ ప్రాంత పరిధిలో జరుగుతున్న పనుల నాణ్యతకు సంబంధించి మాట్లాడుదామన్న పట్టించుకోని దుస్థితి దాపురించిందని, స్థానిక ప్రజాప్రతినిధులు బహిరంగంగానే అసహనంవ్యక్తం...

2లో...

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి: సంకినేని



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 24 మనం న్యూస్:** మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తు నిర్ణయం తీసుకున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడం చారిత్రత్మక నిర్ణయమని, వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని గ్యాస్ ధరను రూ. 200లకు తగ్గించారని, ఉజ్వల గ్యాస్‌ను రూ. 400లకు తగ్గించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ మద్యంపై ఆధాయం పెంచుకుంటు తెలంగాణ ఆడబిడ్డల పసుపుతాడులను తెంచే విధంగా పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వ పథకాల కోసం సర్కార్ భూములను విక్రయిస్తు, లక్షలాది కోట్లను అప్పు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆచరణసాధ్యం కానీ హామీలను ప్రవేశపెట్టి మోసం చేసేందుకు చూస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు పార్టీలు ఎప్పటికైన ఒక్కటేనని అన్నారు.రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అందరికి ఉచిత విద్యుత్, వైద్యం అందిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఆ పార్టీ వార్డు అధ్యక్షుడు వాంకుడోతు శ్రీను నాయక్, పట్టణ నాయకులు సాంబశివరావు, రవి, నాగమణి, మనెమ్మ, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలి



**తుంగతుర్తి సెప్టెంబర్ 24 మనం న్యూస్:** మండల కేంద్రంలో ఈ నెల 29న జరిగే రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జ యుగేంధర్‌రావు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్ నివాసంలో ఆ పార్టీ ముఖ్యనాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రితో పాటు రోడ్డు విస్తరణ పనులు కల్వర్టుల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనను వైద్యాధికార శాఖ మంత్రి హరీష్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. నాలుగువేలకు పైగా జన సమీకరణ చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులకు దిశనిర్ధేశం చేశారు. అమలు కాని హామీలిచ్చిన, ప్రజలను మోసగించడం కోసం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలంటు మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు సైదులు, శ్రీశైలం యాదవ్, రాములు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురుతోనే.... ముసలం......?

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు..... ఇదేమని ప్రశ్నిస్తే సదరు గుత్తేదారుడు మంత్రికి అత్యంత సన్నిహితుడని దీంతో నోరుమెదపలేని పరిస్థితి నెలకొన్నట్లు కొందరు కింది స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గుత్తేదారుడు పనుల విషయంలో జిల్లా స్థాయి అధికారుల నుండి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది వరకు పట్టించుకోడనే అపవాదు లేకపోలేదు..... దీంతో చేసేదేమిలేక అధికారులు సైతం ప్రజా ప్రతినిధులతో కలిసి గమ్మున ఉండిపోవాల్సివస్తుందని వాపోతున్నారు..... ఇక వ్యక్తిగత అనుచరుల విషయానికి వస్తే మాత్రం..... ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారిందని కారుపార్టీ సామాన్య కార్యకర్తలే స్వయంగా చెబుతున్నారు...... వారికి నచ్చిన వ్యక్తులు వస్తే అన్ని పనులు జరుగుతున్నాయని, గులాబి పార్టీకి చెందిన సామాన్య కార్యకర్తలకు మాత్రం ఎంట్రీ ఉండదనే ఆరోపణలు ఉన్నాయి...... దీంతోపాటుగా ఇటివల బిఆర్ఎస్ పార్టీలో దిక్కార స్వరం వినిపించిన ఓ నాయకుడు భూకబ్జాల ఆరోపణలో మంత్రి వ్యక్తిగత అనుచరుడిని సైతం ప్రభావితం చేశారని కబ్జాకు గురైన ఓ బాధితుడు బహిరంగంగానే ఇటివల బిజెపికి చెందిన ప్రతిపక్షనాయకునితో కలిసి మిడియా సమావేశంలో తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లబుచ్చుతూ మంత్రి వ్యక్తిగత సిబ్బందిపై కూడా ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే..... బాలెంలలో తనకున్న భూమిని అధికార పార్టీకి చెందిన కొందరు కబ్జా చేశారని, ఆభూమిని తనకు కాకుండా చేయడంలో వీరి పాత్ర ఉందని చెప్పడం గమనార్హం....... మంత్రిని అడ్డంపెట్టుకుని జిల్లా అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నాడనే విమర్శ లేకపోలేదు....... ఇదిలా ఉండగా సామాన్య కార్యకర్తలు సైతం ఈయన గురించి మంత్రికి సైతం పలుమార్లు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయింది...... దీంతో ఆయా నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సైతం ప్రజల్లో వినిపిస్తున్న ఈయన వ్యవహారశైలిని ఆమాత్యునికి దృష్టికి తీసుకొచ్చిన సందర్భాలు ఉండటం గమనార్హం..... వీటన్నింటిని గమనిస్తు వస్తున్నారు.. గత 9 సంవత్సరాల నుండి నిస్వార్థంగా పని చేస్తున్న కొంతమంది నాయకులు కార్యకర్తలు తమ మనసులో మదనపడుతు వస్తున్నారు...... అది కాస్త వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదని, బహిరంగంగానే చర్చించుకుంటున్నారు....... ఇక పట్టణాభివృద్ధి అంటు ఓ అధికారిని ప్రత్యేకంగా తీసుకొచ్చిన మంత్రి....... అభివృద్ధి ఏమోకాని స్థానిక ప్రజాప్రతినిధులకు మాత్రం అధికారి చుక్కలు చూపిస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులే చెవులు కొరుక్కుంటున్నారు...... కనీసం ప్రజ ల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులమైన తమ ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధిపనులలో తామిచ్చే సలహాలను కూడా పరిగణలోకి తీసుకోకపోగా, చిన్నచూపు చూస్తున్నారనే కొందరు స్థానిక ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు....ఇదేమని సదరు అధికారిని ప్రశ్నిస్తే మంత్రికి తమ గురించి ఎక్కడ చెడుగా చెబుతారనే ఆలోచనతో ఇన్నిరోజులు నెట్టుకుంటు వస్తున్నామని, ఒకరిద్దరు మాత్రం కొన్ని సందర్భాలలో మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఫలితం శూన్యం కావడంతో గమ్మునుండిపోయారు.... ఈ విషయమై ప్రతిపక్ష పార్టీలు ప్రతి సందర్భంలోను మంత్రికి బినామీఅంటు ఎద్దేవా చేయడం చూశాం.... సంవత్సరాల తరబడి ఇంత జరుగుతున్న ఆమాత్యునికి ఎందుకు తెలియదని ప్రశ్నలు తలెత్తున్నాయి....... కొందరు గులాబి నేతలతో పాటు ప్రతిపక్ష నాయకులు అంతా మంత్రి కనుసన్నల్లోనే జరుగుతుందని దుమ్మెత్తిపోస్తున్నాయి....రాబోయే ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డి... ఇప్పటికైనా అభివృద్ధి ఒక్కటే నినాదంకాదని ప్రజల మనోభావాలు, అలాగే సామాన్య నాయకులు, కార్యకర్తలు ఇచ్చే సూచనలను మంత్రి పరిగణలోకి తీసుకొని, వాస్తవాలను గుర్తించాలని కోరుతున్నారు.... ఎందుకంటే కిందిస్థాయిలో ప్రజలను మెప్పించి ఓట్లను వేయించగల సామర్థ్యం కార్యకర్తల కే ఉందని..... కాంట్రాక్టర్లు, అధికారులు, వ్యక్తిగత అనుచరులు ఏమాత్రం కాదనే విషయాన్ని మంత్రి మర్చిపోకూడదని పలువురు అభిమానులు, ఉద్యమ ప్రస్థానం నాయకులు చెప్పుకోస్తున్నారు.......

# మంత్రి హరీష్‌రావు పర్యటన విజయవంతం చేయాలి

**తిరుమలగిరి/జాజిరెడ్డిగూడెం/నాగారం, సెప్టెంబర్24(మనం న్యూస్):** ఈనెల 29న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ముఖ్య నాయకులతో సమావేశంలో నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో ఎంపీపీ నెమ్మరుగొమ్ముల స్నేహలత, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, కౌన్సలర్లు, వార్డు అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామశాఖ అధ్యక్షులు, విద్యార్థి యువజన నాయకులు పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో.............** తుంగతుర్తి అభివృద్ది ప్రధాత శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జాజిరెడ్డిగూడెంలోని ఫంక్షన్‌హాల్, విద్యాసాగర్‌రావు విగ్రహావిష్కరణ, తుంగతుర్తిలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల గ్రంధాలయశాఖ చైర్మన్ పంది యుగేందర్, మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నాగారంలో.................** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 29న రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తుంగతుర్తిలో 100 పడకల ఆసుపత్రి, రోడ్డు విస్తరణకు, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపనకు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, మండల నాయకులు కేశగాని అంజయ్య, పొదిల రమేష్, ఎర్ర యాదగిరి, దోమల బాలమల్లు, చిల్లర చంద్రమౌళి, గుంటకండ్ల ముకుందారెడ్డి, కన్నెబోయిన మల్లేష్, ఈదుల కిరణ్‌కుమార్, కూరం వెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, చిప్పలపల్లి మల్లేష్, బాను, జమాల్, పందు, గణేష్, రాములు, యాదగిరి, వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.







## బాల్ భవన్ నూతన భవనానికి శంకుస్థాపన



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 24 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్, మంత్రి క్యాంపు కార్యాలయం సమీపంలో ఆదివారం నూతన బాల్ భవన్ నూతన భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, డీఈఓ అశోక్‌లు కలిసి శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... పేట బాల్ భవన్ తెలంగాణలోనే పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని, చిన్నారులకు సంస్కృతి సాంప్రదాయలు, సాంస్కృతిక లలిత కళలపై శిక్షణ ఏకాగ్రతను కల్పిస్తుందని, చదువులో చురుకుగా ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ. 50 లక్షల వ్యయంతో ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, విజయభాను కళాసమితి అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య, జ్ఞాన సరస్వతి సంగీత ట్రూప్ అధ్యక్షుడు బుర్రి వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల పరిశుభ్రతలో పాల్గొన్న చైర్ పర్సన్



**తిరుమలగిరి సెప్టెంబర్ 24 మనం న్యూస్:** ఇండియన్ స్వచ్ఛత, లీగో స్వచ్ఛత, ఈ సేవాలో భాగంగా పట్టణంలోని 5, 6 వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని ఆదివారం పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అక్టోబర్ 1న స్వచ్ఛత ఆదివారంగా పరిగణించి అన్ని వార్డులను శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ దండు శ్రీను, కౌన్సిలర్ శ్రీలత, సిబ్బంది పరుషురామ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు నిర్వహించండి
### – ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వర్‌రావు



**గరిడేపల్లి,సెప్టెంబర్24, మనంన్యూస్:** కుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి ప్రజలో చైతన్యం తీసురావాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వర్ రావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కుల వ్యవస్థ పట్టిపీడిస్తుందని, దీనితో ప్రజల మధ్య సామాజిక అసమానతలు పెరిగి మనుషుల మధ్య వ్యత్యాసాలు పెరుగుతున్నాయని, దీనిని రద్దు చేయడానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత షెడ్యూల్ కులాల ప్రజలపై దాడులు, హింస, ప్రజల మధ్య విద్వేషాలు మరింత పెరుగుతున్నాయని, ప్రజలు ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్, డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు నవీన్, రవి, మేకల నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, నాగయ్య, శ్రీను, కనకయ్య, రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం

**– లోక్ సత్తా అధినేత డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ**

**భువనగిరి, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** పల్లెల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని లోక్ సత్తా అధినేత డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ (గ్రీన్ ల్యాండ్) ఫంక్షన్ హాల్ లో చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజకుమార్ దంపతులు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా నేటికి 100వ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం సందర్బంగా అభినందన సభ నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి వైద్యం చేయవచ్చని, దేశములో వైద్య రంగానికి 1.2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లో 10 ఖర్చు చేస్తున్నారని, రాజకీయం అనేది మన బతుకు పోరాటం అని, తాత్కాలిక తాయి లలకు ప్రజలు అలవాటు పడి, వారికి ఏమి కావాలో తెలుకో లేకపోతున్నరని అన్నారు. గతములో గుండె వ్యాధికి వైద్యం అమెరికాలో చేసే వారని, ప్రస్తుతం మన హైదరాబాద్ లోనే నెలకు రెండు వందల అపరేషన్ లు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు కేటాయిస్తే టెక్నాలజీ వైద్య రంగములో అద్భుతాలు సాధించ వచ్చన్నారు. శ్రీ ఆర్ కె హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తాను వంద క్యాంప్ లు చేయడానికి సహకరించిన వైద్య సిబ్బంది, ఫ్యామిలీ మెంబెర్స్ కి కృత్షజ్ఞతలు తెలిపారు. చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య సేవలతో పాటుగా లీగల్ ఒపినియన్ అందిస్తున్నట్లు తెలిపారు. చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్లు, పెన్సిల్, నీళ్ళు త్రాగడానికి బోర్ బావి తవించిన్నట్లు తెలిపారు. త్వరలో 3ఎం ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం విశిష్ట అతిథులు డాక్టర్ తిరుమలగిరి రంగయ్య , డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ భార్గవ్ , హెూటల్ వివేరా అధినేత సద్ది వెంకటరెడ్డి , దిడ్డి బాలాజీ , బండారు రామ్మోహన్రావు , జడ్జి నాగేశ్వరరావు లు హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ జైస్వాల్, అడ్వాకేట్ సిద్ది రాములు , పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు. 100 ఉచిత క్యాంపులో సహకరించిన వారికి అందరికీ డాక్టర్ రాజ్ కుమార్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.




# నేడు మోత్కూర్ కు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రాక

**మనం మోత్కూర్:** తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మోత్కూర్ మండల కేంద్రంలో %ఖీజూ% ఆధ్వర్యంలో గోదాం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి పట్టణంలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్లో మోత్కూరు మండలం మరియు మోత్కూరు మున్సిపాలిటీ గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయనున్నారని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ ఆదివారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,నాయకులు,మహిళ,విద్యార్ధి,యువజన విభాగల నాయకులు కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**చింతపల్లి సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని 9వ వార్డు సభ్యురాలు మామిడి మాధవి పరమేష్ పేర్కొన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) చిట్టి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద కుటుంబ సభ్యులు అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... హిందూ ధర్మ పరిరక్షణ కోసం పూజలు యజ్ఞాధులు నిర్వహించాలని వారు సూచించారు.

# ఉడుత శ్రవణ్ ప్రమీల దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం.



**మునుగోడు సెప్టెంబర్ 24(మనం న్యూస్) :** మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలో ఉడుత శ్రావణ్ ప్రమీల దంపతుల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఆదివారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గణపతి ఆశీస్సులు పొంది ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముగిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు..!

**– అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌరు శ్రీనివాస్, కార్యదర్శిగా వెంకటరమణ చౌదరి ఏకగ్రీవం ఎన్నిక..!**
**– ఉపాధ్యక్షులుగా సంతోష్ రెడ్డి, కార్యదర్శిగా రంగా లింగయ్య, కోశాధికారిగా చిల్లంచర్ల శ్రీనివాస్ ల విజయం..!**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 24 (మనం న్యూస్) :** మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ 2023 –25 పాలకవర్గం ఎన్నికలు ఆదివారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగాయి. ఆయా పదవులను ఆశించిన మిల్లర్లు సాధారణ ఎన్నికల మాదిరిగానే ఎన్నికల ప్రచారం చేసింది తెలిసిందే. రైస్ మిల్లర్స్ అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్ పేరును రాష్ట్ర మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ప్రతిపాదించగా డాక్టర్ బండారు కుశలయ్య బలపరిచారు. నామినేషన్ల సమయం ముగిసే వరకు ఏ ఒక్కరు అధ్యక్ష స్థానానికి పోటీ చేసేందుకు ముందుకు రాకపోవడంతో గౌరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి వెంకటరమణ చౌదరి నుంచి ఒకే నామినేషన్ దాఖలు కాగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి వెంకటేశ్వర్లు ఎస్, గుడిపాటి శ్రీనివాస్, ఘంట సంతోష్ రెడ్డి పోటీ చేశారు. శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీని సాధించిన సంతోష్ రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రైస్ మిల్లర్స్ కార్యదర్శిబి2 పదవికి రంగాలింగయ్య, మాశెట్టి శ్రీనివాస్, గుడిపాటి అప్పారావు పోటీ చేశారు. మాశెట్టి శ్రీనివాస్ పై 27 ఓట్ల మెజార్టీతో రంగా లింగయ్య జాయింట్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కోశాధికారి పదవికి పైడిమరి సురేష్, చిల్లంచర్ల శ్రీనివాస్ పడగా చిల్లంచర్ల శ్రీనివాస్ 21 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 10 మంది కార్యవర్గ సభ్యుల కోసం 35 మంది అభ్యర్థులు పోటి పడగా డ్రా పద్ధతిలో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేశారు. ఎన్నికల అధికారిగా ప్రభుత్వ కేంద్రం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ వ్యవహరించారు. మిల్లర్స్ ఎన్నికల్లో 85 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా నలుగురు విదేశీ పర్యటనలో ఉండడం వల్ల 81 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విజయం సాధించిన అభ్యర్థులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య, రేపాల మధుసూదన్, రేపాల అంతయ్య, గార్లపాటి ధనమలయ్య, మంచుకొండ వెంకటేశ్వర్లు, వింజం శ్రీధర్ నూకల హనుమంత రెడ్డి, రంగా రంజిత్, రంగా హరినాథ్, రంగా శ్రీధర్, వింజం రాజేందర్ ప్రసాద్, ముక్క రామ్మూర్తి, వల్లే జనార్దన్ రెడ్డి, రంగా శ్రీకర్ తదితరులున్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి



**చింతపల్లి. సెప్టెంబర్ 24(మనం న్యూస్):** హైదరాబాద్ నాగార్జున సాగర్ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడ ఎక్కడ మృతి చెందిన సంఘటన మాల్లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హైదరాబాదు నుండి మాల్ వైపు మోటార్ బైక్ పై ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఒక్కసారిగా రోడ్డు పక్కన ఉన్న ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ రాతి బోర్డును బలంగా ఢీకొట్టడంతో యాచారం మండల పరిధిలోని మాల్ సమీపంలో గల ఎస్ ఆర్ ఎస్ పెట్రోల్ బంక్ సమీపంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. దీంతో పైకి పై ప్రయాణిస్తున్న నరసాయిపల్లి గ్రామ నివాసకి తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. సంఘటన విషయం తెలుసుకున్న యాచారం మండల పోలీసులు ప్రమాదస్థలికి చేరుకొని 108 ద్వారా హైదరాబాద్ తరలించేందుకు ప్రయత్నించారు. దీంతో అప్పటికే ఆ వ్యక్తి మృత్యువుడిలోకి చేరుకున్నాడు.మృతుని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యాచారం మండల పోలీసులు మృతుని తాలుక వివరాలు

# నివాసాలలోనే చెత్తను వేరు చేసి సిబ్బందికి అందజేయాలిః చైర్ పర్సన్

**సూర్యాపేట టౌన్**
**సెప్టెంబర్ 24 మనం న్యూస్ః**
మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న ప్రజలు తమ ఇంటి నుండి వెలువడే తడి, పోడి, హానికరచెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ఆదివారం స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా స్వచ్ఛ హి సేవ స్పెషల్ వార్డులెవల్ పట్టణ ప్రగతి సమావేశాన్ని పట్టణంలోని 34వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పారిశుధ్య నిర్వాహణలో పేట మున్సిపాలిటీకి మంచి గుర్తింపు ఉందని, ఇంకా మెరుగు చేసుకోవాల్సి ఉందని, దీనికి ప్రజలు తమ సహకారాన్ని అం ద జే య ాల న్నా ర ు. అనంతరం వార్డులో స్వచ్ఛ హి సేవలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, వార్డు అధికారి ప్రసాద్, టిఎంసి శ్వేత, ఉమారాణి, ఆర్పి రోజ, ఉపేందర్, నయిమ్, ఉస్మాన్ పుష్ప, కళమ్మ తదితరులు పాల్గోన్నారు.



# ఘనంగా గణపతి పూజలు

- అన్నదాన కార్యక్రమాలు
- పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ సెప్టెంబరు 24 (మనం న్యూస్ ):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో నెలకొల్పిన విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు. నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి లు పాల్గొని పూజలు నిర్వహించారు. వీటి కాలనీలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ సమీపం, తిరుమల నగర్, తిరుమల నగర్ ట్యాంక్ ఏరియా, శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వరాలయంలో జరిగని అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రావుల శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహుకులు ఉట్కూరి యాదగిరిరెడ్డి, బండారు యాదగిరి, చిలుముల బాల్ రెడ్డి, చల్లమల్ల వెంకట్రెడ్డి, వడ్డె దేవేం దర్రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాస్, హరీశ్రెడ్డి, కార్తి జెడ్డి, కోణం శివమణి, రేగెట్టే లింగస్వామి, నర్సింహ్మా. జైపాల్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా న్యూతిరుమలనగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో అన్నదాత మం దడి వెంకట్ రెడ్డి, శ్రీనాద్, రాపోలు కొండయ్య, శ్రీనివాసచారి, అరవింద్ రెడ్డి, కిరణ్, నరేష్, మధుసూధన్, గట్టు పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా వీటి కాల నీలోని వీటిటవర్స్ అపార్టుమెంట్ లో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహ శోభాయాత్రను కన్నులపండుగగా నిర్వహించారు. అనంతరం వల్లభరావు చెరువులో గణపతిని నివ విజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో అపార్టుమెంట్ అధ్యక్షుడు రేగెట్టే గౌతమ్, నవీన్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బీమానాయక్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారు

- తెలంగాణ ప్రజలు మోసపోయే పరిస్థితిలో లేరు
- ఈనెల 29న మంత్రి హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలి
- రాష్ట్ర ఆయిల్ పెడ్ చైర్మన్, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి



**మనం మోత్కూర్ :** కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డివిమర్శించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం చేసిన ప్రజలు కాంగ్రెస్ 60 ఏళ్లు అధికారంలో ఉండి వారు ఏం చేశారో, ఎన్ని ఇబ్బందులు పెట్టారో చూశారన్నారు. జాతీయ పార్టీగా కాంగ్రెస్ కు దేశవ్యాప్తంగా ఏ పాలసీ చేసినా, ఏసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా ఒకే విధానంతో ఉండాలని, కాని కాంగ్రెస్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో మాట మాట్లాడితే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే రూ.4 వేల పింఛన్, ఆరు స్కీంలు అమలు చేస్తామని చెబుతున్నారని, ఇవే పథకాలను ప్రస్తుతం అధికారంలోకి ఉన్న రాజస్థాన్,ఛత్తీస్ ఘడ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఇక్కడ ప్రకటించిన పథకాలను ముందుగా ఆ రాష్ట్రాల్లో అమలు చేస్తే తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తే నిజంగానే కేసీఆర్ కంటే మంచి పథకాలు అమలు చేస్తారని ప్రజలు నమ్ముతారన్నారు. . నేటి వరకు కాంగ్రెస్ లో సీఎం అభ్యర్థి ఎవరో తెలియదని, మాకు ప్రజలపై నమ్మకం, విశ్వాసం ఉండటంతోనే సీఎంగా కేసీఆర్ తో పాటు 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించామని, ఆ నమ్మకం, విశ్వాసం ఉంటే కాంగ్రెస్ లో సీఎంను ఎవరిని చేస్తారో చెప్పాలని సవాల్ చేశారు. మాకు అధికార దాహం లేదని, ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే అధికారంలో ఉంటే చేస్తామని, లేకుంటే ఇంట్లో కూర్చుంటామన్నారు. సీఎం కేసీఆర్ రుణమాఫీ చేస్తామని ప్రకటించగానే బీజేపీ నాయకులు ఎన్నికల స్టంట్ అని విమర్శించారని, రూ.లక్ష లోపు వంద శాతం రుణమాఫీ చేసి రైతు సంక్షేమ ప్రభుత్వమని నిరూపించుకున్నామన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు జరిగాయని, మహిళా బిల్లు తెచ్చిన కేంద్రం దాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తారో బీజేపీ నాయకులు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే ఈ ఎన్నికల నుంచే అమలు చేయాలని, 2029, 2030 వరకు జనాభా లెక్కలు చేసి అప్పుడెప్పుడో అమలు చేస్తామంటున్నారని, మహిళా రిజర్వేషన్లను వెంటనే అమల్లోకి తెచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో ఏం అభివృద్ధి జరగలేదని కొందరు అంటున్నారని, నియోజకవర్గంలో ఏం అభివృద్ధి జరిగిందో 2014తో పోల్చుకుంటే తెలుస్తుందన్నారు. కొన్ని విషయాల్లో ప్రజలు ఊహించనంతగా పనులు జరగకపోవచ్చని, ముఖ్యంగా డబుల్ బెడ్ రూం ఇళ్లపై ప్రజలు చాలా ఎక్కువగా ఊహించుకున్నారని, కొన్ని అభివృద్ధి పనులు దీర్ఘకాలంగా ప్రభుత్వం ఉన్నంత వరకు జరుగుతాయన్నారు. ప్రభుత్వ స్కీంలు అన్నీ ఒకేసారి ఓవర్ నైట్ లో ప్రజలదరికీ అమలు చేసేవి కావని, అది నిరంతర ప్రక్రియ అని, యాదవులకు మూడు, నాలుగు సంవత్సరాలుగా గొర్రెల పంపిణీ చేస్తున్నామని, ఇలాంటి స్కీంలు నిరంతర ప్రక్రియలో ఉంటాయని, వెంటనే అందరికీ ఎందుకు ఇవ్వడం లేదని మాట్లాడే మాటలకు అర్థం ఉండదన్నారు. ప్రభుత్వం ఉన్నంత వరకు దళితబంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ ఇళ్లు అమలవుతాయని, ప్రభుత్వం ఎస్టీ బంధు పెట్టే ఆలోచన చేస్తుందని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆస్పత్రికి ఈనెల 29న శంకుస్థాపన చేయడానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, మంత్రి జగదీష్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేగాదరి కిశోర్ కుమార్ వస్తున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మోత్కూరు, అడ్డగూడూరు మండలాల నుంచి 2 వేల మంది తుంగతుర్తికి తరలి రావాలని కోరారు. మోత్కూరులో పోస్టుమార్టం, 30 పడకల ఆస్పత్రి అప్ గ్రేడ్ కోసం కూడా తుంగతుర్తిలోనే మంత్రి హరీష్ రావు ప్రకటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, సింగిల్ విండో చైర్మన్లు కంచర్ల అశోక్ రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, నాయకులు చౌగోని సత్యంగౌడ్, ఎండి.మజీద్, దాసరి తిరుమలేష్, మల్లం అనిత, దబ్బెటి శైలజ, కట్టా ఇంద్రజ్యోతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ వనంలోని శిల్పకళలను కొనియాడిన పూణే బౌద్దులు



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 24 మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం ఒక అద్భుత బౌద్ధ ప్రపంచమని పూణే నుంచి వచ్చిన నలంద బౌద్ధ విహార్ బౌద్ధులు అన్నారు. శనివారం వీరు బుద్ధవనం లోని ఎంట్రన్స్ ప్లాజా, మహాస్థూపం,బుద్ధ చరితవనం, జాతకవనం, స్థూప వనం వ్యూ పాయింట్ల ను సందర్శించి వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు.బుద్ధ వనంలో శ్రీలంక ప్రభుత్వం ఏర్పాటు చేసిన 270అడుగుల అవుకన బుద్ధ శిల్పం గురించి స్థానిక టూరిజం బుద్ధ వనం గైడ్ గౌటు సత్యనారాయణ వారికి వివరించడంతో వీరు ఇదొక బౌద్ధ ప్రపంచం అని కొనియాడారు . జాతకవనం బుద్ధ చరిత వనంలోని శిల్పాలు, స్థూప వనం,బౌద్ధ సంస్కృతి పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహాన్ని మెచ్చుకున్నారు బుద్ధవనంలో ఇలాంటి బృహత్తర బౌద్ధ వారసత్వ పర్యాటక సావరాన్ని మేము ఇంతవరకు ఎక్కడా చూడలేదని అన్నారు. ఆ తర్వాత వీరు లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల,జలపాతాలను సందర్శించారు.

## ప్రజల ఆశీస్సులతో ఎల్లకాలం ఉండే పార్టీ బిఆర్ఎస్ పార్టీ
## బి. ఆర్ . ఎస్ . నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి



**మనం మోత్కూర్ :** రాష్ట్ర ప్రభుత్వంలో రెండు పర్యాయాలు నామినేటేడ్ పదవిని అనుభవించిన వ్యక్తి వచ్చిన అవకాశాలను వినియోగించుకోలేని వ్యక్తి ,ఓపిక సహనం లేకుండా అత్యాశకు పోయి తనకు తానే తన రాజకీయ జీవితాన్ని నాశనం చేసుకున్న వ్యక్తి ఈ మందుల సామెల్అని బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు ఆదివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మందుల సామెల్ దురుద్దేశం తో తల్లి లాంటి బి.ఆర్.ఎస్. పార్టీ నుండి బయటికి వచ్చి పనికి మాలిన విమర్శలకు దిగడం అంటే తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లేనని అన్నారు . నీలాంటి వందల మంది ఏకమై వచ్చిన బి.ఆర్.ఎస్ . పార్టీని ఏం చేయలేరని అన్నారు ,నీలాంటి వ్యక్తిలను ఎంతో మందిని చూసింది ఈ పార్టీ . ప్రజల ఆశీస్సులతో ఎల్లకాలం ఉండే పార్టీ ఈ బిఆర్ ఎస్ అని సుసంపన్న తెలంగాణ ను ఆంధ్ర తో కలిపి తెలంగాణ వెనకబాటుకీ కారణం అయింది ఆనాటి కాంగ్రెస్ పార్టీ తొలి దశ ఉద్యమం లో దాధాపు 350మందిని , మలి దశ ఉద్యమం లో 1200 మంది ప్రాణాలను బలి తీసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ . ప్రస్తుతం తెలంగాణ బాగు ఓర్వలేని చంద్రబాబు , షర్మిల , కే . వి . పీ వంటి నాయకుల పెత్తనంలో నడిచే కాంగ్రెస్ పార్టీ లో చేరి నువ్వు ప్రజలకు ఎలాంటి మేలు చేయగలవో నీ అంతరాత్మను ప్రశ్నించుకో . అసలు కాంగ్రెస్ నే నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరు ఇంకా ఆరు గారంటీల ను ఎవరు నమ్ముతారు. కర్ణాటక , రాజస్థాన్ రాష్ట్రాలల్ల కాంగ్రెస్ ను నమ్మి మోసపోయిన ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు . తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని దళితోద్ధారణ గురించి గంటలు గంటలు మాట్లాడే నాయకులు దేశం ల ఎంతో మంది ఉన్నారు .కానీ దళితులకు నిజమైన మేలు చేసే నాయకుడు ఒక కెసిఆర్ మాత్రమే అని గుర్తుపెట్టుకోవాలని ఇప్పటికే 17,700 కోట్ల రూపాయలను దళిత బందుకు కేటాయించారని విషయం తెల్వదా అని తమరు జనాలలో తిరిగేటప్పుడు మీరు నటించే నటనను చూసి నువ్వు ఎంత మంచోనివో అనుకోని నీ సహాయం కోసం వచ్చిన జనాల నెత్తిన టోపీ పెట్టడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఇసుక రవాణా అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ విధానం .ఈ ప్రభుత్వమే కాదు ఇదివరకు ఉన్న గత ప్రభుత్వాలు కూడా దాదాపు ఇలాంటి విధానాన్నే అనుసరించాయి . ఈ ప్రభుత్వంలోనే కొత్తగా ఏదో జరుగుతున్నట్టు ప్రభుత్వం మీద అభాండాలు వేయడం , ఇసుకతో ఎలాంటి సంబంధం లేని మా ఎమ్మెల్యే గారిని పదే పదే విమర్శించడం సరికాదని ఒక అబద్ధాన్ని వంద సార్లు అంటే అది నిజమైపోతదనే భ్రమలో నుండి ఇకనైనా బయటికి రావాలని హితవు పలికారు.

# అన్ని దానాల కన్నా గొప్పదనం అన్నదానం:డాక్టర్ అంజి యాదవ్



**అనంతగిరి,సెప్టెంబర్ 24మనం న్యూస్:** అన్నదానం మహాదానం గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం భక్తి పర్వశానికి నిదర్శనమని డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు.ఆదివారం అనంతగిరి మండల కేంద్రంలో గణేష్ యూత్ బీసీ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా,, మల్లెబోయిన అంజి యాదవ్ పాల్గొని గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ యూత్ సభ్యులు ఎంతో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన యూత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాం ు.ఈ నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.గణేష్ నిమజ్జనం సమయంలో కమిటీ వారు ప్రత్యేక చొరవ తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకునేటట్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు,కొమెర శ్రీకాంత్,రాము ,సాయి,బాబు, నాగరాజు,గోపి,నరేష్,శ్రీను,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి కొండపై మరో అద్భుతం..
# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రూ. 7.70 కోట్లతో టూరిజం హొటల్ డిజైన్



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 24 (మనం న్యూస్) :** చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా యాదాద్రి ఆలయాన్ని అత్యంత అద్భుతంగా పునః నిర్నిర్మించారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి నాటి వైభవాన్ని చెక్కుచెదరకుండా, ఆధునిక పరిజ్ఞానాన్ని మేళవించి యాదాద్రి ఆలయాన్ని ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా నిర్మించారు. రాష్ట్ర చరిత్రలోనే ఎవరు ఇలా పూర్తిగా నల్లరాతి కృష్ణ శిలలతో నిర్మాణాలు చేపట్టలేదు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆలయాన్ని నల్లరాతి కృష్ణ శిలలతో నిర్మించబడిన ఏకైక ఆలయం. యాదాద్రి కొండపై ఉన్న ప్రతి కట్టడం ఆధ్యాత్మిక ప్రోత్సాహం కోసం పునరుద్ధరించబడింది. ప్రధాన ఆలయం, ప్రాకారాల నిర్మాణాలు పూర్తి కాగా, మరికొన్ని భవనాలు నిర్మాణ దశలోనే ఉన్నాయి. కొండపై తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన హరిత హొటల్ ను నిర్మిస్తున్నారు. ఈ భవనాన్ని ఆధునిక హంగులతో అలంకరించనున్నారు. ఇందుకోసం తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ కార్పొరేషన్ లిమిటెడ్ నిధుల కింద రూ.7.70 కోట్లు మంజూరు చేసి టెండర్లు ఆహ్వానించారు. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత భవనంలో 32 గదులు మరియు 2 సూట్లు ఉన్నాయి. శిథిలావస్థలో ఉన్న ఈ భవనాలను ఆధునీకరిస్తామని తెలిపారు. భవనం చుట్టూ గార్డెనింగ్, పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. గదులతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనానికి అందుబాటులో ఉండే హొటల్ ప్రాంగణాన్ని కూడా ఆలయ థీమ్‌కు అనుగుణంగా మార్చనున్నారు. ఈ గ్రీన్ హొటల్ అందుబాటులోకి వస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుంది.

# ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా గద్దమీది రవీందర్ గౌడ్



**యాదగిరిగుట్ట ,సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా గద్దమీది రవీందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టెస్కా వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం గొంగిడి నిలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జంబో నియోజకవర్గ యువజన విభాగం ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 150 మంది యువకులతో యువజన విభాగం ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ 42 మంది సెక్రెటరీ సెక్రటరీ జనరల్ 12 మంది ప్రధాన కార్యదర్శులు 33 మంది ఆర్గనైజేషన్ కార్యదర్శులు 18 మంది కార్యదర్శులు 32 మంది కార్యవర్గ సభ్యులు 12 మంది మొత్తం 150 మందితో ఆలేరు నియోజకవర్గం లోని ఏడు మండలాలలో ఉన్నటువంటి ముఖ్యమైన యువజన విభాగం నాయకుడు అందరినీ చేర్చడం జరిగిందని తెలిపారు. గద్దమీది రవీందర్ గౌడ్ గతంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్గా చేశారని అలాగే పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి యువకుడిగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి గుర్తింపు గల వ్యక్తిగా ఆయన టిఆర్ఎస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని ఆ సేవలను గుర్తించి ఆయనకు యువజన విభాగం అధ్యక్షుడిని చేయడం జరిగిందని తెలిపారు................ ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా గద్దమీది రవీందర్ గౌడ్........ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రస్తుతం ఆలేరు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా గద్దమీది రవీందర్ గౌడ్ నియమించటం పట్ల గద్దమీది రవీందర్ గౌడ్ తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి టెస్కాబ్ వైస్ చైర్మన్ ,డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తన పైన నమ్మకం ఉంచి యువజన విభాగం అధ్యక్షుడు చేశారని రెట్టింపిన రెట్టింపున ఉత్సాహంతో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం కు బీఆర్ఎస్ పార్టీకి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. టిఆర్ఎస్ యువజన విభాగం కమిటీ సభ్యులు వీరే టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా గద్దమీది రవీందర్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ బిజిని మధు బూర్గు సతీష్ రెడ్డి ఆరె ప్రశాంత్ గౌడ్ బందెల ప్రమోద్ పుల్లెల లక్ష్మణ్ దండు యాదగిరి బొట్ల శ్రీనివాస్ శివరాత్రి సాయి గోపగాని శ్రీనాథ్ ఖడ్గం స్వామి గవ్వల ప్రభాకర్ అన్నపర్తి బిక్షం, సెక్రటరీ జనరల్ గా మధు గౌడ్ ఎంపాల సునీల్ రెడ్డి రాంపల్లి ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఎండి ఉస్మాన్ ధీరావత్ రాజు నాయక్ ఐలేశ్వర్ గౌడ్ అనిల్ గుండ్లపల్లి రంజిత్ గౌడ్ దూసరి గణేష్ గౌడ్ వీరితోపాటు మొత్తం 150 మందిని నియమించడం జరిగింది



# పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం




**భువనగిరి, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** భువనగిరి పురపాలక సంఘం అధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ పేరిట భువనగిరి మిని ట్యాంక్ బండ్ పై మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నబోయిన ఆంజనేయులు ఆదివారం ప్రత్యేక శానిటేషన్ పనులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ బాటిల్స్ ను, చెత్తా చెదారంను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం మండల కేంద్రంలో మహా అన్నదానం



**త్రిపురారం, సెప్టెంబర్ 24 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న రెండో వార్డు ఐదో వార్డు తొమ్మిదో వార్డులో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఉదయం నుండే భక్తులు గణనాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి దంపతులు ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాసరెడ్డి, దంపతులు గణనాధుల వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు యొక్క కార్యక్రమాలలో ముడిమల్ల బుచ్చిరెడ్డి ఉప సర్పంచ్ పోతనబోయిన శ్రీనివాస్, అనుముల వెంకట్ రెడ్డి, చిలుమల శ్రీనివాస్, మట్టయ్య చారి ఆయా మండపాల నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

# భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**భువనగిరి, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాదు వినయ్ జ్ఞాపకార్థం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడిచర్ల ప్రవీణ్, వడిచర్ల మహేష్, తాడెం సాయి, వల్లాల భాను, దేవరకొండ కార్తికేయ, వడిచర్ల రవితేజ, సంకబుడ్డి సందీప్, వడిచర్ల విజయకుమార్, వడిచర్ల సాయి ప్రసాద్, దాసరి వినయ్, తాడెం కేతన్, వడిచర్ల విశ్వతేజ, సృజన్, కార్తీక్, దాసరి సాయికుమార్, దాసరి హరీష్ పాల్గొన్నారు.

# పాల్వాయి స్రవంతి మాతృమూర్తి సృజమని గారికి నివాళులు అర్పించిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పున్న కైలాస్ నేత.



**మునుగోడు సెప్టెంబర్ 24(మనం న్యూస్) :** మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు స్వర్గీయ శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి గారి సతీమణి పాల్వాయి సృజమని ఇటీవల అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాస్ నేత ఆదివారం రోజున చండూరు మండలం ఇడికూడా గ్రామంలోనీ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు (పాల్వాయి స్రవంతి), కాటం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర ఖాతాదారులకు మెరుగైన సేవలు

**- సంఘమిత్ర బ్యాంక్ చైర్మన్ రామకృష్ణ**

**నల్లగొండ -సెప్టెంబరు 24( మనం న్యూస్ ) :** ఖాతాదారులకు మెరుగైన సేవలందించడంలో సంఘ మిత్ర కో- ఆపరేటివ్ ఆర్బన్ బ్యాంక్ ముందంజలో ఉన్నదని బ్యాంక్ ఫౌండర్ %ర% చైర్మన్ సంగం రామకృష్ణ తెలిపారు. ఆదివారం నల్ల గొండ పట్టణంలోని రత్న ఫంక్షన్ హాల్ లో జరిగిన 50వ మహాజన సభలో ఆయన హజరై మాట్లాడినారు. 1998 సంవత్సరంలో స్థాపించబడిన సంఘ మిత్ర కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతా దారుల సేవయే పరమావధిగా పని చేస్తూ ప్రతి సంవత్సరం లాభాల బాటలో పయనిస్తుందని పేర్కొన్నారు. 1061 మంది వాటా దారులలో రూ? 132.17 లక్షల వాటా దనం కల్గి యున్నదని తెలిపారు. 2991 మంది డిపాజిట్ దారులలో 76.40 కోట్ల రూలు డిపాజిట్లు సేకరించామని అన్నారు. 4563 మంది ఋణ గ్రహీతలకు 61.82 కోట్ల రూల వివిదరకాల రుణాలు యిచ్చినట్లు తెలిపారు. బ్యాంక్ యొక్క మొత్త ఖాతాదారులు 43,968 మందికి సేవలందిస్తున్నామని అన్నారు. బ్యాంక్ యొక్క మొత్తం వ్యాపారం 138.22 కోట్ల రూ?ల కు ఫైబడి ఉండటాన్ని గర్వపడుతున్నామని తెలిపారు. పెట్టుబడులు 19.08 కోట్లు, రిజరులు 6.86 కోట్లు, లాభాలు 1-44 కోట్లు కలిగి అభివృద్ధి తో ముందుకు వెల్తుందని పేర్కొన్నారు. గత జూ 25 సం?రాలుగా బ్యాంక్ ఆభివృద్ధికి సహయ సహకారములు అందిస్తున్నా వినియోగదారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. అనంతరం చైర్మన్ ను డైరెక్టర్స్ బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ముఖ్య అతిథిగా జిల్లా కో- ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శివకుమార్ హాజరైనారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ లు యం వి . రాఘవ రావు,పల్లాటి శైలజ, డైరెక్టర్లు పున్న చండికేశ్వర్, వి. సుగుణ, జి. వెంకటేశ్వర్లు, ఏ. లక్ష్మయ్య, యం . వెంకట్రెడ్డి, వై.శ్రీనివాసరావు, మహ్మద్ షరీఫ్, బ్యాంక్ సీఈఓ నజారుద్దీన్, ఆనంద్ సిబ్బంది తసలు పాల్గొన్నారు.



## గణేష్ యూత్ అధ్వర్యంలో అన్నదానం



**వేములపల్లి సెప్టెంబర్ 24 ( మనం న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారంమండలంలోని బుగ్గబాయిగూడెం గ్రామంలోని గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం బి ఎల్ ఆర్ పంపిణీ చేసిన అన్నదాన కిట్టుతో పాటు దాతల సహకారంతో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు బుర్రి వెంకటరెడ్డి, చల్ల వెంకట్రెడ్డి, మోదుగు ప్రభాకర్ రెడ్డి, గుండ్ల వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు రేఖ సురేష్, మాచనబోయిన రాంబాబు, జల్లాల సురేష్, మాచనబోయిన నరేష్, మాచనబోయిన రమేష్, కడారి సతీష్, గంట శంకర్, కంచర్ల సాయి, స్థానిక నాయకులు మచనబోయిన కృష్ణమూర్తి, కేతనపల్లి శ్రీనివాసరెడ్డి, అనిరెడ్డి వెంకట్ రెడ్డి, పాల్వాయి సుధాకర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు•

## శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**వేములపల్లి సెప్టెంబర్ 24( మనం న్యూస్):** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోశ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు పూజ కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద దాతలు సాధు వెంకయ్య జ్ఞాపకార్థం కుమారులు సాధు కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు,మరియు సాధు నరేందర్ కుటుంబ సభ్యులు అన్నప్రసాదా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ రాములు యాదవ్, నాగవెల్లి శంకర్,అల్లాని వెంకయ్య,రేపాల ఆనంద్,నాగవెల్లి మధు,జడ శ్రీనివాస్ శ్రీకృష్ణ యూత్ సభ్యులు మహిళలు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేసిన రవన్న...



**నాంపల్లి :** నాంపల్లి మండలం దామెర గ్రామానికి చెందిన నక్క కుమార్ కూతురు హైదారాబాద్ లో దిశా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించి, చిన్నారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ని అడిగి తెలుసుకొని వైద్య ఖర్చులకోసం 10000 ఆర్థిక సహాయం అందజేశారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం మూడో సారి అధికారం లో రావాలని 'మొక్కుబడి యాత్రలు

**- తెలంగాణ ఉద్యమ కారుదు సంజయ్ దాస్ గౌడ్.**



**చిట్యాల, సెప్టెంబర్ 24(మనం న్యూస్ ):** సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని.. రాష్ట్ర మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యేగా గుంటకండ్ల జగదీష్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే గా చిరుమర్తి లింగయ్య మూడో సారి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మూడు రోజుల "మొక్కు బడి యాత్ర" ను చేపట్టినారు.. మొదటి రోజు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ నీ, కోమరవెల్లి మల్లికార్జున స్వామి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% ఏర్పడిన తర్వాతే సీఎం కేసీఆర్ సారథ్యంలో, పర్యవేక్షణలో యాదాద్రి దేవాలయాన్ని తిరుపతి దేవస్థానం కు ధీటుగా సకల సౌకర్యాలతో అధ్బుతంగా నిర్మించారన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి నాయత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే గా మూడో సారి చిరుమర్తి లింగయ్య గెలుపును ఎవరు ఆపలేరు అన్నారు.. మేము చేసే పూజ కార్యక్రమాల బలం తో, దేవుడి అనుగ్రహం తో ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ ప్రభుత్వం మూడో సారి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో వెల్దుర్తి రాజు, కూనురు పెద్ద నరసింహ, అనుమోజు వెంకటా చారి, శ్రీకాంత్, సత్య నారాయణ, బైరు మంగమ్మ, ఉమా,, తండా శోభ తదితరులు పాల్గొన్నారు.

## రాచమల్ల వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీటీసీ



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** ఆత్మకూరు గ్రామానికి చెందిన రాచమల్ల వెంకటయ్య చౌటుప్పల్ లో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వర్తిస్తుండగా గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మృతి చెందగా సమాచారం తెలుసుకున్న స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి మృతుని స్వగృహానికి వెళ్లి మృతుని భౌతిక దేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5000ల ఆర్థిక సహకారం అందించి మనోధైర్యం చెప్పారు. వారితో పాటు తవిటి లక్ష్మి వెంకన్న, ఎండీ అజీమ్, నాతి రాజు, స్వామి, యెలగందుల మల్లయ్య, ఎలిమినేటి ఎలేందర్, ఎలిమినేటి సత్తయ్య, రాచమల్ల జగన్, రాచమల్ల నారాయణ, మహేష్, తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మల్లారెడ్డి



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 24 (మనం న్యూస్) :**ఆత్మకూరు(ఎం) మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన కళ్లెం రాధాబాయి గత పదిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం బీజేపి మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మర్యల వెంకటేశ్వర్లు, కళ్లెం రమేష్, కళ్లెం నరసయ్య, రవీందర్, విజయ్, శీను, మహేష్, సైదిరెడ్డి, చంద్రారెడ్డి, గుమ్మడిల్లి యాదయ్య, రాంబాబు, రవీందర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 42 బూత్ అధ్యక్షుడు అలుగుబెల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాన్ కీ బాత్ ప్రోగ్రామ్ను వికసిస్తున్న బిజెపి నాయకులు



**మాడుగులపల్లి సెప్టెంబర్ 24 (మనం న్యూస్ ) :** మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని 42 బూత్ అధ్యక్షుడు అలుగుబెల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్వంలో మాన్ కి బాతు ప్రోగామ్ ను వీక్షిస్తున్న బీజేపీ నాయకులూ ఈ పోగ్రాము లో పాల్గొన్న బీజేపీ నాయకులూ. ఇట్టి ఈ కార్యక్రమంలో బీజేపీ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రభారీ గొంగిడి లచ్చి రెడ్డి బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాస్ గారు బీజేపీ నల్గొండ పార్లమెంట్ ఫుల్ టైమర్ స్వామి కుమారు గారు బీజేపీ మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల శ్రీనివాస్ బటు వెంకట్ రెడ్డి మధు శ్రవణ్ కుమార్. సైదులు తదితులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు అర్పించి,ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్,సెప్టెంబర్ 24,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం నడిగూడెం గ్రామంలో మాధ లక్ష్మమ్మ ఆనారోగ్యంతో మరణించడంతో మృతదేహానికి పులామాల వేసి ,నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ మాద నాగరాజు, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ సునీల్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్ ,నడిగూడెం ఉపసర్పంచ్ రాచకొండ గోవింద్, రాచకొండ యాదగిరి, నీలం వెంకన్న, పిట్ట సుధాకర్ రెడ్డి ,రాజేష్, మాద శీను ,నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మాధ వెంకట్ ,మాజీ ఉప సర్పంచ్ మాదరామరాజు ,శీలం శంకర్ పోగోడు సర్పంచ్ అబ్బోని విజయలక్ష్మి శ్రీనివాస్ ఎంపిటిసి లోడే సాగర్ ,చెట్లపల్లి అంజయ్య పాల్గొన్నారు.

# ఘనంగా గణనాథుని ఉత్సవాలు

## – జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాఅన్నదానం



**హుజూర్‌నగర్,సెప్టెంబర్24,మనంన్యూస్:** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అద్దంకి సైదేశ్వర్‌రావు, లింగగిరి పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాల్‌రావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానికి రాములు, వార్డు సభ్యులు వసంత, మల్లమ్మ, నాగమణి, వెంకటమ్మ, మణి, భక్తులు గణేష్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో....** గణపతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రముఖులు చే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, కౌన్సిలర్స్ యరగాని గుర్వయ్య, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, డా. రావికుమార్, డా. జిలేంద్రుడు, డా. వంకటేశ్వర్‌రావు, ఖాసీంఖాన్, నాయకులు శగ్యం శ్రీను, కృష్ణ, సులువ చంద్రశేఖర్,కమిటీ సభ్యులు పినపరాల్ల వంశీ, పారా సాయి, కుక్కడపు సాయికుమార్, పల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, జయంత్, కిరణ్‌సాయి, శివగణేష్, నాగార్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి పర్యటను విజయవంతం చేయాలి

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్24 (మనం న్యూస్):** ఈనెల 29న జాజిరెడ్డిగూడెం గ్రామానికి విచ్చేయనున్న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పర్యటను విజయవంతం చేయాలని జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం గ్రామ వాసి అయిన ఆర్. విద్యాసాగర్‌రావు పేరు మీద నిర్మించిన ఫంక్షన్‌హాల్, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉన్నందున ముందస్తుగా పనులను పరిశీలిం చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కుంభం ఉషారాణి నాగరాజు, [illegible] సునిత రామలింగయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల సోమిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, కార్యదర్శి పొన్న హరిప్రసాద్, కోశాధికారి నర్సింగ వెంకన్న, వార్డుసభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# ఇండియన్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

## – మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

**హుజూర్‌నగర్,సెప్టెంబర్24,మనంన్యూస్:** ఇండియన్ స్వచ్ఛత లీగ్ -2.0 భాగంగా మున్సిపల్ పరిధిలోని 26వార్డులో ఎన్ఎస్పీ కాలువ నందు స్వచ్ఛ ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం ఎన్ఎస్పీ కాలువలో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలను, చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించి జెసీబీ సహాయంతో కాలువను పూడికను తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, మేనేజర్ యాకూబ్‌పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, మెప్మా సిబ్బంది, ఆరిపీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత





**నాగారం, 24సెప్టెంబర్(మనం న్యూస్):** నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో శనివారం రాత్రి అక్రమంగా రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా బిబినగర్ మండలం జంపల్లి ఆవాస గ్రామమైన చందునాయక్ తండ వాసి దేవుసోత్ రెడ్య, గుగులోతు అనిల్ అను ఇద్దరు వ్యక్తులు రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం అందడంతో ఫణిగిరి గ్రామంలో వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఆయన తెలిపారు. టాటా ఏసీ వాహనంలో 30 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. విచారణ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ వలికి వెంకన్న, పోలీస్ సిబ్బంది నాగరాజు, ఆప్సర్, లింగయ్య, హోంగార్డులు వెంకన్న, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**తిరుమలగిరి, సెప్టెంబర్24(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి గాదరబోయిన సురేష్, రామచంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

## – సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్



**హుజూర్‌నగర్,సెప్టెంబర్24,మనంన్యూస్:** మండల పరిధిలోని అమరవరం గ్రామంలోని సబ్‌స్టేషన్ దగ్గర ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్‌ని అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సాగర్ ఎడమ కాలవ క్రింద ఉన్న పంటలకు సాగర్ నీరు రాక బోర్ల బావుల క్రింద కొద్దో గొప్పో సాగు చేసుకున్న రైతులు విద్యుత్ సక్రమంగా రాక విద్యుత్ ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారని, విద్యుత్ లో వోల్టేజ్ వలన మోటర్లు కాలిపోతున్నాయన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ళ వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సింహ, రైతు సంఘం నాయకులు నర్సింహచారి, కృష్ణారావు, శ్రీనివాస్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.